జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# కావలెను

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో **విలేకరులు**గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి







- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి


4 లో..




## సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మరో రూ. 15 కోట్లు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణ రూపు రేఖలు మారుస్తాం
- ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి): సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి గాను మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ శాఖ జారీ చేసిన జీవో (566) కాపీలను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని అన్నారు. అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తాను పక్కనే ఉన్న శివపల్లి గ్రామంలో పుట్టినప్పటికీ, సుల్తానాబాద్ ప్రజల్లో ఒకరిగా ఇక్కడే పెరిగి చదువుకున్నానని చెప్పారు.


మిగతా 2లో...


కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): రాష్ట్రం లో రాజకీయ శూన్యత ఉందని, ప్రజల తరుపున పోరాడాల్సిన పార్టీలు ప్రజల సమస్యలకోసం పట్టించుకోవడం లేదని, భవిష్యత్తులో తమ పార్టీ తెలంగాణ ప్రజల సమస్యలకోసం పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం నగరంలో ప్రైవేట్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందని పేర్కొన్నారు. మొంథా తుపాన్ కారణంగా రైతులు నష్టపోతే ప్రధాన పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నాయని తెలిపారు. తుపాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకి 50 వేల నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు.మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కార్మికుల తరపున పోరాటం చేయలేదన్నారు.రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ లేబర్ చట్టాల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదని తేల్చి చెప్పారు.ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి మండలిలో లో తాను మాట్లాడితేనే ముఖ్య మంత్రి 700 కోట్లు మంజూరు చేసారని గుర్తు చేశారు.

## నేను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదు.. తెలంగాణ ప్రజల బాణాన్ని

- దగాపడ్డ ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటాం
- నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలి-పేదవాడికి విద్య, వైద్యం అందించాలి
- రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది-జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత


7 లో..




## స్వాద్విన్ కుమార్ కు రైస్ బ్యాగ్ అందజేత



**చొప్పదండి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):**
ఆత్మీయులందరినీ కోల్పోయి ఒంటరిగా మిగిలిన చొప్పదండి మండలం రాగంపేట కు చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ అనే బాలుడికి పలువురు అండగా నిలుస్తున్నారు. శనివారం కళ్లెం రవీందర్ రెడ్డి 50 కిలోల రైస్ బ్యాగును బాలుడికి అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బాలునికి ఇన్ని కష్టాలు రావడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గుండె నొప్పితో తండ్రి, ఊపిరితిత్తుల వ్యాధితో తల్లి, నానమ్మ, తాతయ్య మృతితో ఏకాకిగా మిగిలాడని వాపోయారు. అందర్నీ కోల్పోయి అనాథగా మారిన బాలుడిని చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. తన వంతు సహాయంగా 50 కిలోల రైస్ బ్యాగును అందించానని, ఇంకా తనకు చదువుకు సంబంధించి ఏ అవసరాలు ఉన్న తన వంతు సహాయం చేస్తానని అన్నారు. ఎవరైనా దాతలు గాని, ప్రభుత్వం గానీ ,స్వచ్ఛంద సేవా సంస్థలు గాని బాలుని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమ కవి, గాయకులు సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసిగంటి కుమార్, దీకొండ వెంకటయ్య, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు దీకొండ సాగర్, కుంటాల రాజేష్ ,దికొండ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశాలు

### హన్మాజీపేట పీహెచ్‌సీ, జడ్పీ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు

**వేములవాడ,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. వేములవాడ రూరల్ మండలం, హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, ఫార్మసీ విభాగాలను పరిశీలించారు. దవాఖానలో అందిస్తున్న వైద్యసేవలపై రోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా ఆశా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సర్కార్ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణ, వ్యక్తిగత-పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు వివరణ ఇవ్వాలని సూచించారు.

**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలి:**
అనంతరం హన్మాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలను కూడా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల,సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి తరగతుల్లో బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల హాజరుపై క్రమం తప్పని పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.



## అధైర్యపడొద్దు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

### అతివృష్టితో రైతులు నష్టపోతే మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

### కొనుగోలు సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్

**చిగురుమామిడి నవంబర్ 01(ప్రజా జ్యోతి):**
తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి చేతికి రావలసిన పంటలను రైతులు నష్టపోతే వారిని ఓదార్చాల్సింది పోయి మొసలి కన్నీరు కారుస్తూ బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో రాజకీయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,చిన్నమూల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్ గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న మూల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను,నష్టపోయిన వరి పంటలను సందర్శించిన అనంతరం పూదరి వేణుగోపాల్ గౌడ్ మీడియాతో మాట్లాడారు..వర్షాలతోనష్టపోయినరైతులుఅధైర్యపడవద్దని,సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాల ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులతో యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో సర్వేలు చేయించి బాధిత రైతులను గుర్తించి ఎకరాకు 10వేల రూపాయలు,మృతుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేషియా, పొలంలో ఇసుక మేటలను తొలగించేందుకు ఎకరాకు లక్ష రూపాయలు, ఇండ్లు మునిగిపోయిన వారికి 15వేలు, గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులను ఆదుకునేందుకు సీఎం



దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు తన వంతు కృషి చేస్తున్నారని చెప్పారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే బిఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఇబ్బందుల్లో ఉన్న రైతుల వద్దకు వచ్చి రాజకీయంచేస్తున్నారన్నారనిఆగ్రహంవ్యక్తంచేశారు. 10సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులు వడగండ్ల వర్షాలతో నష్టపోతే ఒక్క రూపాయి కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గజ్జెల రాములు,అందె సురేష్, నాయకులు పైడిపల్లి సతీష్,జిల్లెల శ్రీనివాస్,దొబ్బల మధు,తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

### రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్

**చిగురుమామిడి నవంబర్ 01(ప్రజా జ్యోతి):**
:రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. చిగురుమామిడి మండలంలో కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలన్నారు. వర్షంలో తడిసి నల్లబడిన మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని భారీ వర్షాలకు పాడి ఆవులు మృతి చెందినబాధితకుటుంబాలకునష్టపరిహారంఅందించాలన్నారు. రైతలకు ఒక్కో ఎకరాకు ముప్పై వేల వరకు నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,




జిల్లా నాయకులు మునజ చంద్రయ్య,తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్, మాజీమండల అధ్యక్షులు అచ్చ రవీందర్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,పడాల శ్రీనివాస్, పెందోట రఘునాథ్ చారీ,నడిగొట్టు కిరణ్,దొంత కర్ణకర్,సిద్దెంకి అనిల్,నిమ్మ రమాకాంత్ రెడ్డి,పెరాల రవీందర్, వరికోలు మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మరో రూ. 15 కోట్లు

### -కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణ రూపు రేఖలు మారుస్తాం-ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ నవంబర్ 1 (ప్రజాజ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి గాను మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ శాఖ జారీ చేసిన జీవో (566) కాపీలను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని అన్నారు. అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడిపోయిందన్నారు.



తాను పక్కనే ఉన్న శివపల్లి గ్రామంలో పుట్టినప్పటికీ, సుల్తానాబాద్ ప్రజల్లో ఒకరిగా ఇక్కడే పెరిగి చదువుకున్నానని చెప్పారు. అందుకే పట్టణం రుణం తీర్చుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. రూ. 15 కోట్లను పట్టణంలో ఇంటర్నల్ రోడ్లు, జెంక్షన్ లు,డ్రైనేజీలు, కల్వర్టులు, విలీన గ్రామాల అభివృద్ధికి వెచ్చించనున్నట్టు చెప్పారు. కోరగానే నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని, మరిన్ని నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మందుబాబులకు శిక్షలు

**-14 మందికి జైలు శిక్ష - మిగతావారికి జరిమానాలు**

**- మందు బాబులూ తస్మాత్ జాగ్రత్త...! పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు - వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**



వేములవాడ, నవంబర్ 01.(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 14 రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 71 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులు పట్టుబడ్డారు.వారిని శనివారం కోర్టులో హాజరుపరచగా, వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి 14 మందికి జైలు శిక్షలు,జరిమానాలు, మరో 57 మందికి జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించారని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ వెల్లడించారు.శిక్షలు వివరాలుః10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా. ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి రూ.2,500 జరిమానా. ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా. 49 మందికి ఒక్కొక్కరికి రూ.1,500 జరిమానా. 8 మందికి ఒక్కొక్కరికి రూ.2,500 జరిమానా.ఈ డ్రైవ్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ నేపథ్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో మద్యం సేవించి వాహనం నడపబోమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ "మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్షలు, జరిమానాలు తప్పవు. ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతాయి. ఈ కేసులు భవిష్యత్తులో ఉద్యోగం లేదా పోలీస్ వెరిఫికేషన్ సమయంలో సమస్యలు కలిగించవచ్చు. కావున మందుబాబులూ తస్మాత్ జాగ్రత్త," అని హెచ్చరించారు.

# స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ భిక్షాటన

**- విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం -ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి : మల్లారపు ప్రశాంత్**

**వేములవాడ, నవంబర్ 01 (ప్రజా జ్యోతి)ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం వేములవాడ తెలంగాణ తల్లి చౌరస్తాలో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఉచిత,ఉన్నత విద్యను అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు విద్యార్థులను పూర్తిగా విస్మరిస్తోంది. స్కాలర్షిప్‌లు, రీయింబర్స్మెంట్‌లు పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల హక్కులు, వాటిని నిలిపివేయడం అమానుషం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు."ప్రస్తుతం అనేక విద్యార్థులు రీయింబర్స్మెంట్ అందక కళాశాలల్లో సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారు. యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయి. విద్యార్థులు ఆందోళనలకు దిగినా, ప్రభుత్వం మాత్రం అణచివేత ధోరణి అవలంబిస్తోంది. గత ప్రభుత్వాల తప్పులను ప్రస్తుత ప్రభుత్వం కూడా పునరావృతం చేస్తోంది,"




అని ప్రశాంత్ విమర్శించారు. ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఉద్దేశించి, "జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బకాయిలను తక్షణమే విడుదల చేయించే చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు.ఈ భిక్షాటన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కదారి శివ, నాయకులు సాయికుమార్, నందిని, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి అభినందనలు

**-14 నెలల్లో 1,200 కాన్పులు - వీటిలో 349 సహజ ప్రసవాలు**

**- గత నెల అక్టోబర్లోనే 105 డెలివరీలు - ప్రజలు ఏరియా ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలి**

**- ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ : డాక్టర్ పెంచలయ్య**



**వేములవాడ, నవంబర్ 01 ( ప్రజా జ్యోతి)ః** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు మొత్తం 1,200 డెలివరీలు నమోదు కాగా, వీటిలో349సహజ ప్రసవాలు జరిగాయని తెలిపారు.గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులు, కాన్పుల వార్డు సిబ్బంది, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యుల కొరత సమయంలోసహాయకంగా గైనిక్ వైద్యులను కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ కు డాక్టర్ పెంచలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తున్న కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు, అలాగే ఆసుపత్రికి దాదాపు రూ.1.80 కోట్లు విలువైన పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు.ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను మరింతగా వినియోగించుకోవాలని డాక్టర్ పెంచలయ్య పిలుపునిచ్చారు.

# నూతన అయ్యప్ప ఆలయంలో.హెూమం కార్యక్రమం



**కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)ః** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .పాండవల గుట్ట వద్ద. నూతనంగా నిర్మించిన. అయ్యప్ప దేవాలయం లో. ఘనంగా. హెూమం కార్యక్రమాన్ని. శనివారం రోజున. నిర్వహించారు. మండలంలోని చుట్టూ. పక్కన. గ్రామాలలో గల భక్తులు. భక్తి శ్రద్దలతో. హెూమం. కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు. తదితరులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బైకు కారు డి -ఒకరికి గాయాలు

**రాగట్లపల్లె పదమధ్య.**



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 1( ప్రజా జ్యోతి )ః** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లి పది రా రోడ్డు మార్గంలో %న్యూ% పెట్రోల్ బంకు ఏరియాలో సాయంత్రం 6 గంటలకు వీర్నపల్లి మండలం భూక్యతండ చెందిన, భూక్య శీను సిరిసిల్ల నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తూ ఉండగా కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు అతన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు.

# వానరాల దాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన

**– మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**



**సుల్తానాబాద్, నవంబర్ 01 ( ప్రజా జ్యోతి)ః** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జవహర్ నగర్ లో వానరాల దాడిలో గాయపడిన బాధితుడిని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరామర్శించారు. శుక్రవారం కోతులు ఒకేసారి మూకుమ్మడిగా స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న ఎల్లె మల్లేశం పై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి వానరాలు ఒకేసారి మీదకు రావడంతో వాటిని తరిమేందుకు ప్రయత్నించగా మూకుమ్మడిగా దాడి చేయడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి శనివారం కమిషనర్ బాధితుడిని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోతులను తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. మున్సిపల్ లో శాశ్వతంగా కోతులను తరలించేందుకు ప్రత్యేకంగా వాటిని అదుపులోకి తీసుకునే బృందాలను ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే వానరాల బెడద లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## తుఫాన్-అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**గంగాధర నవంబర్ 01 (ప్రజాజ్యోతి):** మొంధా తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ...శనివారం గంగాధర మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో గిర్ధావార్ రజినీకాంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ...తుఫానుతో పాడైన పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి, తక్షణ ధాన్యాన్ని తేమ లేకుండా కొనుగోలు చేయాలనీ,తడిసిన నష్ట పంటలకు ఎలాంటి అంక్షలు లేకుండా కొనుగోలు చేయాలనీ, తక్షణ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్ల చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించి రైతులను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా రైతులను కలుపుకొని ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోల అశోక్ మాజీ



మండలాధ్యక్షడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, భాస్కర్, రాములు, శ్రీనివాస్, రాజు, ఆకుల మనోహర్ పటేల్,ఆంజనేయులు,రాజశేఖర్, ఆంజనేయులు, అనిల్, కొమురయ్య, పృథ్వి గౌడ్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కోనారావుపేట:నవంబర్.1(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం మంగళ్లపల్లె గ్రామంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాల్ రాజు ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పిలుపుమేరకు మున్నూరు కాపులు 18 శాతం ఉండగా ప్రభుత్వం కులగనన నిర్వహించన సందర్భం లో కులగణలలో పాల్గొన లేకపోవడం వలన మనని నిర్లక్ష్యం వలన సర్వేలో 13 శాతం ఉన్నట్లుగా 5 శాతం తగ్గించడం వలన మనమే రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని సూచించారు ఈ కార్యక్రమంలో బాధ లేని బాలరాజు ఔరం సురేష్ ఎర్ర మల్లయ్య



బదవేని మురళి బాధ వెని శేఖర్ చంద్రమౌళి సురేష్ పరశు రాములు మల్లేశం దశరథం నాగరాజు నరసయ్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన భాజప శ్రేణులు

### సైనికులపై వాక్యల్ని ఖండిస్తున్నాం భాజపా పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

**రాజన్న సిరిసిల్ల నవంబర్ 1 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసనలో భాగంగా, కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేశరత్ గా దేశ ప్రజలకు మరియు మన భారతదేశ సైన్యానికి క్షమాపణ చెప్పాల్సింది అని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు కాంగ్రెస్ అంటేనే ముందు నుండి దేశభక్తి భావనలేని పార్టీ అలాంటివారికి రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కు

సిరిసిల్ల పట్టణ భాజపా అధ్యక్షు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటేనే నరనరానా దేశభక్తి భావం నింపుకున్న పార్టీఅని దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే పార్టీఅని రేవంత్ రెడ్డి గారు చేసినటువంటి వాక్యాలు సైనికుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నవి.దేశ ప్రజలందరికీ ఆపరేషన్ సిందూర్ గూర్చి వివరంగా తెలుసు మన వైమానిక దాడిలో పాకిస్తాన్ ఎయిర్ బేస్ అలాగే తీవ్రవాదుల స్థావరాలను కూకటి వేళ్ళతో తీసేసిన మన వాయుసేన గొప్పతనం దేశ ప్రజలకే కాదు ప్రపంచ దేశాలకుకూడా తెలిసిన విషయమే. అలాంటి మన సైన్యం గొప్పతనాన్ని చులకన చేసి మాట్లాడిన

లేదు.ఇలాంటి చవకబారు ఆరోపణలు ఇంకోసారి చేస్తే ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలిచి నిరసన తెలపడం గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ప్రజల స్వాభిమానాన్ని దెబ్బతీసే చర్యలపై బీజేపీ మరింత ప్రగల్భంగా పోరాడుతుందని తెలిపారు.హాజరైన వారు: రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ మ్యాన రాంప్రసాద్,ల్యాగాల బాలయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు అంకారపు రాజు, ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దూడం సురేష్, నరసయ్య, మురళి, సూరం వినయ్, రజనీకాంత్, గాలి శ్రీనివాస్

## పతకాలు సాధించిన సైనిక్ విద్యార్థులు

**చొప్పదండి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ అండర్ 19 అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో పతకాలు సాధించారు. కే. హెూం రాజ్ రన్నింగ్ లో గోల్డ్ మెడల్, జే.అచల్ సిల్వర్ మెటల్, జి గణేష్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, సిల్వర్



మెడల్, జె.రోషన్ రన్నింగ్ లో సిల్వర్ మెడల్ గెల్చుకున్నారు. ఈ విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను డైరెక్టర్ రాజా దత్త, ప్రిన్సిపాల్ లింగయ్య తదితరులు అభినందించారు.

## వర్షాలతో నష్టపోయిన రైతుల పేర్లను నమోదు చేయాలి

### రామంచలో నష్టపోయిన వరి పంటను పరిశీలించిన తహసీల్దార్ రమేష్

### మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో వరి పంటల పరిశీలన




**చిగురుమామిడి నవంబర్ 01 (ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతు పేరును నమోదు చేయాలని చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ రమేష్ బొమ్మగళ్ళ మల్లవ్వ నష్టపోయిన వరి పంటను పరిశీలించారు.రైతులు ఎవరు అధైర్య పడద్దని నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు.రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ కు రామంచ గ్రామంలో వర్షాలతో రైతులు నష్టపోయిన పరిస్థితిని ఫోన్ ద్వారా వివరించారు.వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తాహాసిల్దార్ కి ఫోన్ చేసి వెంటనే మల్లవ్వ పంట పొలాన్ని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసినట్లు దొబ్బల బాబు తెలిపారు.తమ గ్రామానికి వచ్చి రైతులు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన తహసీల్దార్ కు, ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ తార,మాజీసర్పంచ్ పేరాల తిరుపతిరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొబ్బల బాబు,వెల్దండి వేణు,కంటే శ్రీనివాస్ దాసరి రవి,ఏఈఓ ప్రణయ్, జిపిఓ కొమురయ్య,తదితరులు ఉన్నారు.

## రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

### -రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### -హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 01 (ప్రజా జ్యోతి ):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, మొదట కేటగిరి జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి కేటగిరి లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్ కుమార్, విజయ్ ప్రకాశ్ రావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి**

**-తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్న వెంటనే కొనుగోలు చేయాలి**

**-కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి**

**కరీంనగర్ టౌన్, నవంబర్ 1( ప్రజాజ్యోతి):** అకాల వర్షానికి కొత్తపల్లి మండలంలో పంట నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులను ఆదుకోవాలని ఆందోళన కార్యక్రమం చేపట్టి, ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, వడ్ల కుప్పలు వరద తాకిడికి కొట్టుకపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయి, వారికి కన్నీళ్లను మిగిల్చిందన్నారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బంది పడ్డారని , మళ్లీ ఈ తుఫాను దెబ్బతో రైతుల బాధ వర్ణాతీతంగా మారిందని , వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కొనుగోలు



కేంద్రాల కు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు , పంట కొనుగోలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలుపై చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించిన తీరు మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు.. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే తాలూ , తరుగు తేమ పేరిట రైతాంగాన్ని వేధించకుండా , ఇబ్బంది పెట్టకుండా పంట ఏ స్థితిలో ఉన్న కొనుగోలు చేయాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**-స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విద్యార్థుల హక్కు-గజ్జెల శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**కరీంనగర్ టౌన్ నవంబర్ 1( ప్రజా జ్యోతి):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భిక్షాటన చేస్తూ మంకమ్మతోటలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివే విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు. దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు, గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ ఉంటే ప్రజలు సంపూర్ణంగా మాకు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగివ్వాలని ప్రజలు భారీ సంఖ్యలో ఈరోజు చేపట్టిన భిక్షతలలో తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి మంత్రులుగా పొన్నం ప్రభాకర్ అదేవిధంగా శ్రీధర్ బాబు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు చెవులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు పని చేయాలని ఆకాంక్షించారు లేనియెడల నాలుగవ తేదీ రోజున మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్,దుర్గం భోగేష్, జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్, నాయకులు సన్నీత్, సంతోష్, రామ్ చరణ్,దుర్గా ,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 01 (ప్రజా జ్యోతి) :**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా, పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు, పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు, రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ, పీఆర్ అధికారులు, స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ హాస్టళ్ల, ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ, డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజయ్య

**కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి - అడ్లూరి**

**ధర్మారం,నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నేరువట్ల రాజయ్య శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో నేరువట్ల రాజయ్యకు మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట కాంగ్రెస్పార్టీసేవాదళ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బోల్లి స్వామి,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఇరుగురాలమహేష్,కోకన్వీనర్ నెరువట్ల అభిలాష్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మద్దునాల మల్లేశం,ఏఎంసి డైరెక్టర్ కాంపల్లి రాజేశం,చొప్పదండి మల్లేశం,కాంపల్లి పోశయ్య,తాళ్లపల్లి మల్లేశం, చొప్పదండి సతీష్,నేరువట్ల మల్లయ్య,నేరువట్ల రాజయ్య పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి దీపోత్సవ వేడుకలు

**ముస్తాబాద్ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో**

**ముస్తాబాద్: నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమి నాడు కార్తీక దీపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడును. గుడి ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు, కార్తీక పౌర్ణమి పండుగ ఈనెల 5వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఈ దీపోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడు సందర్భంగా భక్తులందరూ ప్రతి మహిళా భక్తులు సాయంత్రం నాలుగు గంటల కల్లా అయ్యప్ప దేవాలయానికి విచ్చేసి కార్తిక దీపోత్సవం వేడుకలను విజయవంతం చేయవలసిందిగా హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ రాజు గురుస్వామి తెలిపారు.



# నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**- సంక్షేమ పథకాలు గడపగడపకు ప్రచారం -మండల అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి**

**ముస్తాబాద్: నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ నందన్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మద్దతు తెలుపుతూ సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు తోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి

**-గ్రామపంచాయతి భవన నిర్మాణానికి భూమి పూజ -సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని, నవంబర్ 01 (ప్రజాజ్యోతి):**
ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తోనే ఖానాపూర్ గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం ఖానాపూర్ గ్రామ పంచాయతి కార్యాలయ భవన నిర్మాణానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతి భవన నిర్మానానికి గానూ రూ.20లక్షలు మంజూరయ్యాయని అయన తెలిపారు. అంతేగాకుండా ఎల్ మడుగును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం లో భాగంగా ఖానాపూర్ పిడబ్ల్యు రోడ్ నుంచి రుద్ర పాదాల వరకు రూ.7కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నట్లు తెలిపారు. భూమి పూజ కార్యక్రమాని కి వచ్చిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ను మాజీ ఎంపిపి నారమల్ల లక్ష్మి రాజం, తదితరులు శాలువాతో ఘనంగా



సన్మానించారు. అలాగే నారమల్ల లక్ష్మి రాజం ను నాయకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు సేమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట సుధాకర్, నాయకులు బాస అశోక్, మంథని సమ్మయ్య, పెగడ రాజు, మాదర వెంకటేష్, రంగు వెంకన్నలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

**- సిరిసిల్ల పట్టణ సి ఐ కృష్ణ**

**-ముగ్గురు వ్యక్తులపై కేసు రిమాండుకి తరలింపు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 1 (ప్రజా జ్యోతి ):**
తలువార్ లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ముగ్గురి వ్యక్తుల్ని పట్టుకొని శనివారం రిమాండ్ కు పంపించారు ఈసందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ సిరిసిల్ల లోని సుందరయ్య నగర్ సిక్కువాడకు చెందిన ముగ్గురు వ్యక్తులు బూరని నరసింహ సింగ్,రాజేష్ సింగ్, బూరని గోపాల్ సింగ్ తల్వార్లు(పెద్ద కత్తులు) పట్టుకొని రోడ్డు మీదికి వచ్చి భయంకరంగా అరుస్తూ వారిలో వారు ఒకరి పై ఒకరు దాడి చేసుకొంటూ చుట్టూ ప్రక్కల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజా శాంతికి భంగం కల్గించిన అట్టి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం రిమండుకి తరలించారు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ ప్రజలకు భయభ్రాంతులకు గురి




చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు అని ఇన్స్పెక్టర్ కృష్ణ హెచ్చరించారు.

# సీఎం అనుచిత వాక్యాలను ఖండిస్తు దిష్టి బొమ్మ దగ్ధం

**- బిజెపి నాయకులు**

**ముస్తాబాద్: నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**
రేవంత్ రెడ్డి భారత ఆర్మీ మీద చేసిన అనుచిత వాక్యాలను ఖండిస్తు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి, చీకోటి మహేష్, వరి వెంకటేష్, కస్తూరి కార్తీక్ రెడ్డి, చిట్నేని శ్రీనివాసరావు, మీసా శంకర్,గూడ బాల్రెడ్డి, నర్రా ప్రశాంత్ రెడ్డి, ధీటి సత్తయ్య, హరీష్ కట్ల అజయ్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# అనధికార నాలుగో అంతస్తు సీజ్



**కరీంనగర్ టౌన్,నవంబర్ 1( ప్రజాజ్యోతి):**
నగరంలో ని ముఖరంపురాలో టి. శంకర్‌కు చెందిన భవనంలోని అనధికార నాలుగో అంతస్తును మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీజ్ చేశారు. ఈ చర్యను అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీధర్ ప్రసాద్, వేణు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు రాజ్ కుమార్, సాంధ్య, అలాగే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీయర్లు నదియా ఇష్రత్, సయ్యద్ ఖాదర్ అహ్మద్ పర్యవేక్షణలో చేపట్టారు. సైట్‌ను పరిశీలించిన అనంతరం, కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ తగిన చట్టపరమైన చర్యలు తీసుకుందని అధికారులు తెలిపారు.

# భర్త మృతికిఅండగా నిలిచిన మహిళా సంఘం సభ్యులు




**వీర్నపల్లి నవంబర్ 1 (ప్రజా జ్యోతి):**
వీర్నపల్లి మండలం లోని అడవి పదిరా చెందిన పంబల రాజేందర్ గత మూడు రోజుల క్రితం తీవ్ర అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే అదే గ్రామానికి చెందిన లాల్ సింగ్ తండా ధనలక్ష్మి సమైక్య సంఘం సభ్యులు తమ సభ్యురాలు భర్త మృతికి సంతాపంగా సభ్యురాలు మాధవికి 20వేల రూపాయల సహాయం అందించి అండగా నిలిచింది.

# వనదేవతల పరిసర ప్రాంతంలో చెత్త డంపింగ్

**ధర్మారం,నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించే సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల పరిసరాల ప్రాంతంలో చెత్త దర్శనమిస్తుంది. గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటా చెత్త సేకరణ చేసి సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో డంపింగ్ చేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వనదేవతల చుట్టూ శుభ్రం చేయాల్సింది. పోయి చెత్త వేయడంతో అపరిశుభ్రంగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతోనే గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను అక్కడ డంపింగ్ చేస్తున్నారని స్థానికుల ఆరోపణలు ఉన్నాయి. గ్రామంలో చెత్త వేయడానికి ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ ఉన్న ఎందుకు ఉపయోగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# గద్దెగట్టు చెరువు లీకేజీతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

కోనరావుపేట: నవంబర్.1(ప్రజా జ్యోతి): కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ శివారులోని గద్దెగట్టు చెరువు తూము ఓపెన్ చేయడంతో తమ పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.



శనివారం వెంకట్రావుపేట గ్రామంలో నీళ్ళపాలైన కోతకు వచ్చిన వరి పంటల ను పరిశీలించారు. అనంతరం బాధిత రైతులతో కలిసి కోనరావుపేట తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రైతులకు పరిహారం అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఇరిగేషన్ అధికారులు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గద్దె గట్టు చెరువు మత్తడిని తవ్వి, తూమును ఓపెన్ చేయడంతో చెరువు నీళ్లన్నీ రైతుల పంట పొలాల్లోకి వెళ్లి పంటలు కొట్టుకుపోయాయన్నారు. గద్దె గట్టు చెరువు నీటిని పెంటివాగులోకి మళ్ళించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంకట్రావుపేట రైతుల పంటలు సుమారు 150 ఎకరాలకు పైగా నష్టపోయాయని సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే బాధిత రైతులతో కలెక్టరేట్ ను ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్కర్ బాలాజీ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం, నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్, శేఖర్ ,సురేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

కోనరావుపేట: నవంబర్.1(ప్రజా జ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.



ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ.... మజ్లిస్ పార్టీ మెప్పు కోసం సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.దేశం కోసం ధర్మం కోసం పనిచేసేది ఒక భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఒక రాష్ట్రానికి సీఎంగా ఉంటూ దేశంపైఅనుచితవ్యాఖ్యలుచేయడంసిగ్గుచేటుఅన్నారు.సీఎంవ్యాఖ్యలనుపూర్తిగాఖండిస్తున్నామన్నారు.మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జింక వెంకటి, మోహన్, దుర్గం తిరుపతి, జితేందర్ రెడ్డి, గుండా శ్రీకాంత్ గౌడ్, విజయ్, సుమన్ శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

-ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ

జమ్మికుంట, నవంబర్1 ( ప్రజాజ్యోతి ):జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మిక తనిఖీ చేశారు.



తనిఖీల్లో భాగంగా లేబర్ రూమును, వార్డులను, సోనోగ్రఫీ రూమును, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలోనే స్కానింగ్,ఎక్స్ రే తీయించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఓడిటి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి,డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా తదితరులు పాల్గొన్నారు.

# కాశీలో కాంతులీనిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణం

- కాశీ క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం - ఘనంగా వేములవాడ రాజన్న కళ్యాణోత్సవం
- వేములవాడ ఆలయ ఈఓ రమాదేవి ఆధ్వర్యంలో ఘనమైన కళ్యాణ వేడుకలు

వేములవాడ,నవంబర్ 01 (ప్రజా జ్యోతి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి వారి కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా వారణాసి (కాశీ)లో జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల ఆధారంగా పవిత్ర వారణాసి క్షేత్రంలో శనివారం శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం శ్రీ పరాశర వైదిక ఆగమ శాస్త్రవేద పరిషత్ (3), హైదరాబాద్ వారి అభ్యర్థన మేరకు నిర్వహించబడింది. వేద మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల దివ్య వివాహ వేడుక ఆరంభమై, మంగళవాయిద్యాల మాధుర్యంతో కాశీ క్షేత్రం ఆధ్యాత్మిక ఆనందంతో నిండిపోయింది. భక్తులు “హర హర మహాదేవ్” నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి మాట్లాడుతూ వేములవాడ దేవస్థానం ప్రతిష్ఠ,తెలంగాణ భక్తి సంప్రదాయం దేశవ్యాప్తంగా చాటిచెప్పే విధంగా ఈ దివ్య కార్యక్రమం నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ)రమాదేవి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మన్నగారి



శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఓన్నారం భాస్కర్, స్థానాచారి ఇంచార్జి నమిలికొండ ఉమేష్,అలాగే వేదపండితులు, అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, చంద్రగిరి శరత్,మామిడిపల్లి శరత్,కట్టూరు వెంకటయ్య పాల్గొని, వేదపారాయణం, హోమహవనాలతో కళ్యాణాన్ని మరింత భక్తి పూర్వకంగా నిర్వహించారు.

# నేను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదు.. తెలంగాణ ప్రజల బాణాన్ని

-దగాపడ్డ ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటాం

-నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలి-పేదవాడికి విద్య, వైద్యం అందించాలి

-రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది-జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (ప్రజాజ్యోతి): రాష్ట్రం లో రాజకీయ శూన్యత ఉందని, ప్రజల తరపున పోరాడాల్సిన పార్టీలు ప్రజల సమస్యలకోసం పట్టించుకోవడం లేదని, భవిష్యత్తులో తమ పార్టీ తెలంగాణ ప్రజల సమస్యలకోసం పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం నగరంలో ప్రైవేట్ హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందని పేర్కొన్నారు. మొంథా తుపాన్ కారణంగా రైతులు నష్టపోతే ప్రధాన పార్టీలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజీగా ఉన్నాయని తెలిపారు. తుపాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకి 50 వేల నష్ట పరిహారం అందించాలని రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు.మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కార్మికుల తరపున పోరాటం చేయలేదన్నారు.రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ లేబర్ చట్టాల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదని తేల్చి చెప్పారు.ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి మండలిలో లో తాను మాట్లాడితేనే ముఖ్య మంత్రి 700 కోట్లు మంజూరు చేసారని గుర్తు చేశారు. ఫీజు రియంబెర్స్ మెంట్ కోసం స్కూల్స్, కాలేజ్ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా నిలుస్తా మన్నారు.తనను వారి బాణం, వీరి బాణం అని అంటున్నారని, కానీ తాను తెలంగాణ ప్రజల బాణాన్ని అని తెలిపారు.వీలైనంత తొందరగా బీసీ



రిజర్వేషన్లు పూర్తి కావాలని ఆమె ఆకాంక్షించారు. దగాపడ్డ ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటామని,పరిహారం అందని అమరవీరుల కుటుంబాలకు పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తామన్నారు.పేదవాడికి విద్య, వైద్యం, ఫీజు రీయింబర్స్ మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు.కరీంనగర్ నుంచి వేములవాడకువెళ్లేమార్గందుమ్ముతోనిండిపోయిందన్నారు.హుజూరాబాద్,మానకొండూరులో ఏ రోడ్ చూసినా అధ్వాన్నంగా తయారైందన్నారు.వెల్ఫేర్ హాస్టల్ లో మరణాలు బాధిస్తున్నాయి. గత ఏడాదిన్నర కాలంలో వెల్ఫేర్ హాస్టల్స్ లో 110 మంది పిల్లలు చనిపోయారని తెలిపారు.అర్కండ్ల, కన్నపూర్ రోడ్ తక్షణమే బాగు చేయించాలని,గుండ్లపల్లి, గన్నేరు వరం రోడ్డును త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రామడుగు లో శిల్పకళాకారులు ఉన్నారని వారిని కాపాడుకోవాల్సిన అవసరముందని వారందరికీ 5 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు.

# మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ధర్మారం,నవంబర్ 1(ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ పీర్ మహ్మద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.శనివారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చైర్మన్ వెంట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ మిట్ట తిరుపతి,నాయకులు పాక వెంకటేశం,మంద



శ్రీనివాస్,ఆవుల శ్రీనివాస్,అమరపెల్లి నారాయణ,నూరేళ్ళ చిన్న లచ్చయ్య,కన్న భూమన్న తదితరులు ఉన్నారు.

# 65 బొగ్గు ఉత్పత్తి చేసిన ఆర్జీ-3

**- అక్టోబర్ నెల ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఇంచార్జీ జీఎం సి.హెచ్. వెంకటరమణ**



**రామగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :**ఆర్జీ-3 ఏరియా ఇంచార్జ్ జీఎం సి.హెచ్. వెంకటరమణ శనివారం అక్టోబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ప్రకటించారు. అక్టోబర్ నెలలో ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.72 లక్షల టన్నులు (65%) బొగ్గు ఉత్పత్తి చేసిందన్నారు. ఓబీ (మట్టి) వెలికితీతలో 11.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 21.64 లక్షల క్యూబిక్ మీటర్లు (188%) సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 4.93 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయబడిందనీ తెలిపారు. **గనులవారీగా వివరాలు చెబుతూ :**ఓసీపీ-1 గనిలో 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.51 లక్షల టన్నులు (47%), ఓసీపీ-2 గనిలో 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.20 లక్షల టన్నులు (88%) ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా లక్ష్యాలను భద్రతతో పాటుగా సాధించేలా కృషి చేయాలని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జీఎం వెంకటరమణ ఈ సందర్భంగా సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రక్షణతో కూడిన ఉత్పత్తికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# సదర్ ఉత్సవంలో అపశ్రుత



**గంగాధర నవంబర్ 01 (ప్రజాజ్యోతి):**
గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో శనివారం రాత్రి యాదవుల ఆధ్వర్యంలో...సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవనికి ప్రజలు భారీ ఎత్తున చూడటానికి వచ్చారు. ఈ సదర్ ఉత్సవంలో అపశృతి చోటుచేసుకుంది. దున్నపోతు... ఓ బాలుడినీ తొక్కగ బాలుడి కాలు విరిగింది. హుటాహుటిన బాలుడిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

# ఎకరానికి 50వేలు నష్ట పరిహారం చెల్లించాలి

**ఇల్లందకుంట తహాశీల్దార్ కి బీజేపీ నాయకుల వినతి**

**ఇల్లందకుంట,నవంబర్01 ( ప్రజాజ్యోతి ):**
'మొంథా' తుఫాన్ భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకురూ. 50 వేలు రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఇల్లందకుంట బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇల్లందకుంట తహాశీల్దార్ కి నష్టపరిహారం అందించాలని బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మండలం లోని 18గ్రామాలలో వేల ఎకరాల లో కోతకు వచ్చిన వరి పంట, పత్తి పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయి లో పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని తాలు, తేమ అని చూడకుండా, తడిసిన నల్ల వడ్ల ధాన్యాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, తడిగొప్పుల రమేష్,ఎండీ షఫీ, అంతం ఎల్లారెడ్డి, ఉప్పు దుర్గయ్య, జోడు సంపత్, చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్, పుట్ట శ్రీధర్, రేణుకుంట్ల కుమార్, కొత్తూరి రవీందర్, మర్రి చుక్కాల్ రెడ్డి, చిట్ల తిరుపతి, శ్రీధర్, కండె స్వామిదాస్, బుచ్చిరెడ్డి,మొత్కూరి మహేష్, రావుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ఆకట్టుకున్న టెడ్ ఎడ్ టాక్స్**

**- ప్రతిభ చాటిన ప్రభుత్వ విద్యార్థులు**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విభిన్న రంగాల్లో శిక్షణ ఇప్పించి వారిని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో (%మీూఖ%)లో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పిహెచ్ చెల్పూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.గణేష్ , టీజీఎంఎస్ రుక్మాపూర్ నుండి 9వ తరగతి చదువుతున్న యం.డి. అర్ఫా సిద్దికా , టీజీఎంఎస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సహస్ర , టీజీఎంఎస్ పోచంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె.సంజనారెడ్డి తమ యొక్క టెడ్ టాక్స్ తో అందరిని ఆకట్టుకున్నారు. పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న జి.అన్విత, యన్.జైత్రిక , ఏ.శ్రీవిద్య , పి.శృతి మైత్రేయ, యం.వర్ష, పదవ తరగతి చదువుతున్న పి.సమీక్ష లు ఆసక్తికరమైన అంశాలతో మాట్లాడుతూ సభికులందరినీ ఆలోచింప చేశారు. కార్యక్రమానికి హాజరైన



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు.పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటివరకు వందకు పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎం.ఈ.ఓలు ఏనుగు ప్రభాకర్ రావు, ఆనందం, కృష్ణ గోపాల్ పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు ఖాతా వివరాలను అందించాలి**

**జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 01:**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ సేవలు అభినందనీయం




**చొప్పదండి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి చేసిన సేవలు అభినందనీయమని స్కూల్ కమిటీ చైర్మన్ బూత్కూర్ శంకర్ అన్నారు. శనివారం ప్రిన్సిపల్ శ్రీకాళహస్తి పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూశేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన ప్రైవేట్ ఉద్యోగులు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్-01:-** పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి రీజనల్ టాక్స్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. టెలి



పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాలా లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నభారత వాయుసేనలో చేరేందుకు అవగాహన సదస్సు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ,నవంబర్ 01:** భారత వాయుసేనలో చేరేందుకు నవంబర్ 4న మంగళవారం రోజున బంధం పల్లి లోని స్వరూప గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ" కమాండింగ్ ఆఫీసర్" భర్తీ అధికారి (ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రం) ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతకు భారత వాయుసేనలో చేరడం ఎలా వాయుసేనలో అవకాశాలు ఎలా ఉంటాయి, పరీక్ష విధానం,సిలబస్ ,పూర్తి సెలక్షన్ ప్రాసెస్ గురించి అభ్యర్థులకు వివరించడం జరుగుతుంది. భారత వాయుసేనలో చేరేందుకు ఇదొక సువర్ణ అవకాశం గా ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అభ్యర్థి



వినియోగించుకొని పెద్దపల్లి నుండి అత్యధిక యువత భారత వాయుసేనలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగును. 16 సంవత్సరాల వయసు నుండి 21 సంవత్సరాల వయసు ఇంటర్మీడియట్ చదువుతున్న, ఆపై చదువు పూర్తి చేసుకున్న పురుష, మహిళ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భారత వాయుసేనలో చేరడానికి గల అవకాశాలను వివరిస్తూ తెలుపబడే బుక్లెట్ ని ఇవ్వడం జరుగుతుంది,మరిన్ని వరాలకైఫోన్ నెంబర్లకు 9949725997, 8333044460 సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పెద్దపెల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ప్యానెల్ ఉపాధ్యాయ శిక్షణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ 01:** నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ఉపాధ్యాయ ప్యానల్ మెంబెర్స్ శిక్షణ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతులను పరిశీలించేందుకు 30 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను 30 మంది ఉపాధ్యాయులు తనిఖీ చేసి తరగతి గదులలో బోధన పద్ధతులను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని, ఆ



నివేదిక ఆధారంగా ఉన్నత తరగతులలో బోధన అంశాల పట్ల ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పిఎం షేక్ , తదితరులు పాల్గొన్నారు.




# అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అంజి యాదవ్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):** అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా తమ్మన వేణి అంజి యాదవ్ నియామకమయ్యారు. ఈ సందర్బంగా అంజి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. మొట్టమొదటి రాష్ట్ర అధ్యక్షుని గా కరీంనగర్ జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోష కరంగా ఉందన్నారు. ఈ సందర్బంగా అల్లు అర్జున్ శరత్ చంద్ర నాయుడు , సందీప్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహణ

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**

**- కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి**

**-3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు**

**- స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా జడ్జి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-01:-**నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని, రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. బిఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరఫున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్నిర్వహించడంజరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని ఆస్తులపై అవగాహన కల్పించాలి

**ఉద్గమ్ పోర్టల్ ప్రాధాన్యత వివరించాలి కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్బ్యూరో, నవంబర్1 (ప్రజాజ్యోతి):** దీర్ఘకాలంగా క్లెయిమ్ చేయని ఆస్తులు(బ్యాంకు డిపాజిట్లు, బీమా, పీఎఫ్, మ్యూచువల్ ఫండ్స్, షేర్లు) ను క్లెయిమ్ చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. బ్యాంకు, భీమా, ఆర్థిక సంస్థల ప్రతినిధులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బ్యాంకు, బీమా, నియంత్రణ సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. బ్యాంకు ఖాతా ప్రారంభించేటప్పుడు అన్ని వివరాలు పూర్తిగా నింపినామినీ వివరాలు తప్పనిసరిగా రాయాలన్నారు. పలువురు ఉద్యోగ, ఉపాధి రీత్య వివిధ ప్రాంతాల్లో నివసించినప్పుడు వివిధ ఆర్థిక సంస్థల్లో చేసిన ఇన్వెస్ట్మెంట్లు.. క్లైమ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో వారి అడ్రస్ , కుటుంబసభ్యుల వివరాలు తెలియక ఖాతాల్లోనే సొమ్ము ఉండిపోయిందన్నారు. ఆధార్, ఫోన్ వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా క్లైమ్ చేయని ఆస్తులు రెండు లక్షల కోట్లు ఉందని.. వీటిని అర్హులైన పౌరులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉద్గమ్ పోర్టల్ ను ప్రవేశపెట్టిందన్నారు. గుజరాత్ లో అక్టోబర్ 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మీ డబ్బు మీ హక్కు అనే నినాదంతో దీనిని ప్రారంభించారన్నారు. సంబంధిత బ్యాంకులు, సంస్థల వద్దకు వెళ్లి మీ వద్ద ఉన్న సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని సూచించారు. డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని.. గ్రామాల వారీగా స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఈ కార్యక్రమం గురించి వివరించాలని పేర్కొన్నారు. ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. పలువురికి సెటిల్మెంట్ లెటర్లు అందజేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.